

ప్రగతి భవన్‌లో మంత్రి కేటీఆర్‌ను కలిసి సంపూర్ణ మద్దతు తెలుపుతున్న టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అలీ, ఆ సంఘం నాయకులు

# బీఆర్‌ఎస్‌కు టీపీటీఎఫ్ మద్దతు

### మంత్రి కేటీఆర్‌తో ఫోరం బృందం భేటీ

### కరోనా కష్టకాలంలో ఆదుకున్నది కేసీఆరే.. టీపీటీఎఫ్ అధ్యక్షుడు షేక్ షబ్బీర్

హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం (టీపీటీఎఫ్) బీఆర్‌ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సోమవారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక, ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌తో సమావేశమైంది. ఈ సందర్భంగా ప్రైవేటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఈఎస్ఐ, ఈపీఎఫ్ అమలు, 12 నెలల జీతం, ప్రభుత్వం ప్రకటించిన సెలవుల అమలు, అధిక సమయపాలన వంటి సమస్యలతోపాటు హెల్త్‌కార్డులు, ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. ప్రైవేటు విద్యాసంస్థలను నియంత్రించడానికి ప్రభుత్వం రెగ్యులేషన్ కమిటీ వేయాలనీ, జీవో నెం1లో మార్పులు చేసి పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ స్పందించారు. ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలు తమ దృష్టికి వచ్చాయనీ, అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు 12 వేల ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను యు-డైస్ ద్వారా ఆన్‌లైన్‌లో పొందుపరచాలనీ ఇప్పటికే ఆదేశాలు జారీచేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు కావాల్సిన సౌకర్యాలతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అందేలాగా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత మరోసారి ప్రైవేట్ ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి తక్షణమే పరిష్కారమయ్యే సమస్యలను తొలగిస్తామని, అన్ని సమస్యలను విడతలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**కరోనా కష్టకాలంలో ఆదుకున్నది కేసీఆరే:**
**షేక్ షబ్బీర్ అలీ, తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు**

రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల మంది ప్రైవేట్ ఉపాధ్యాయులను కరోనా కష్టకాలంలో మానవీయ కోణంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం తమను ఆదుకున్నారని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అలీ కొనియాడారు. తమ సమస్యల పరిష్కారం కోసం, హక్కుల సాధన కోసం, ఆత్మగౌరవం కోసం 13 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నామని చెప్పారు. నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, నేడు తెలంగాణ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. కరోనా కష్ట కాలంలో ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్న తమను ఆదుకోవాలని చేసిన విజ్ఞప్తికి స్పందించిన ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి, ప్రతి ప్రైవేట్ టీచర్‌కు నెలకు రూ.2,000తోపాటు 25 కిలోల సన్నబియ్యం ఇచ్చి ఆదుకున్న విషయాన్ని తామెవరమూ మరచిపోమని చెప్పారు. దేశంలో ప్రైవేట్ ఉపాధ్యాయులను గుర్తించి ఆదుకున్న ఒకే ఒక్క సీఎం కేసీఆరేనని స్పష్టం చేశారు. ఈ అసంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు అండగా నిలిచి మరోసారి బీఆరెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బయ్యా శివరాజ్, ప్రధాన కార్యదర్శి నిరుపమ సంజయ్, కోశాధికారి నవీన్‌గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు రేణుక పవన్, అమీరుద్దీన్, సుబ్బలక్ష్మి, భాస్కర్ రాథోడ్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌కు సంపూర్ణ మద్దతు : ట్రస్మా



జన్నారం, నవంబర్ 20 : బీఆర్‌ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు తెలిపారు. సోమవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఖానాపూర్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొంటామని తెలిపారు. ఇప్పటికే ఆయనకు మద్దతుగా జన్నారం, ఖానాపూర్, కడెం మండలాల్లో సమావేశాలు నిర్వహించామని చెప్పారు. మంగళవారం ఉట్నూర్‌లో సమావేశం ఉంటుందని పేర్కొన్నారు.



సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసి బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతున్న టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ తదితరులు

# బీఆర్‌ఎస్‌కే టీఎమ్మార్పీఎస్ మద్దతు

- **లక్ష ఓట్ల మెజారిటీతో జగదీశ్‌రెడ్డిని గెలిపించుకుంటాం**
- **బీఆర్‌ఎస్‌కు మద్దతు ప్రకటించిన వంగపల్లి శ్రీనివాస్**

సూర్యాపేట బొడ్రాయిబజార్, నవంబర్ 20: తెలంగాణలో పూలే, అంబేద్కర్ ఆలోచనలను అక్షరాల అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, బీఆర్‌ఎస్ పార్టీకి టీఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం సూర్యాపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి, విద్యుత్తు శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసి మద్దతు ప్రకటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వంగపల్లి మాట్లాడుతూ.. మాదిగల చిరకాల కాంక్ష ఎస్సీ వర్గీకరణ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని స్పష్టంచేశారు. ఇప్పటికే తెలంగాణ అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించడంతోపాటు ప్రధాని మోదీని కలిసి విన్నవించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మాదిగలు మరో పదేండ్లు వెనక్కు వెళ్తారని చెప్పారు. బీజేపీ మనువాద పార్టీ అని, ఎస్సీ వర్గీకరణ హామీ ఇచ్చి చేయలేదని ఆరోపించారు. దళితులపై దాడులు, అత్యాచారాలకు పాల్పడుతున్న బీజేపీ.. మాదిగలకు బద్ధ శత్రువని, ఆ పార్టీకి ఓటేసేదే లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణకు పూర్తి వ్యతిరేకమని, వైఎస్సార్ హయాంలోనే జరుగాల్సిన వర్గీకరణ చేయకుండా మాదిగలను పొట్టనపెట్టుకున్నదని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో బీఆర్‌ఎస్ రెండడుగులు ముందుకేసిందని, అందుకే బీఆర్‌ఎస్‌కు తాము మద్దతు ప్రకటిస్తున్నట్టు వివరించారు. సమాజంలో ఎవరైనా ఎదగాలంటే జ్ఞానం అవసరమని, అలాంటి జ్ఞానాన్ని దళితులకు అందించేందుకు బీఆర్‌ఎస్ సర్కారు 262 సాంఘిక సంక్షేమ పాఠశాలలు, బీసీలకు 328 పాఠశాలలను ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. దళితుల దారిద్ర్యాన్ని పారదోలి సమాజంలో తలెత్తుకొని జీవించాలనే గొప్ప ఆలోచనతో సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని అమలు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో 17 లక్షల మందికి దళితబంధు అమలు చేస్తామని చెప్పడాన్ని తామంతా స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. మాదిగ బతుకులను బాగు చేసిన సీఎం కేసీఆర్‌కు అండగా ఉండి, బీఆర్‌ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణానికి చెందిన పాలడుగు పరుశరాములు టీఎమ్మార్పీఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింత బాబుమాదిగ, రాష్ట్ర నాయకులు లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు ఏర్పుల సాయి, బచ్చలకూరి నాగరాజు, కడప పెంటయ్య, దుబ్బ రమేశ్, మేడి నరసింహ, మామిడి సైదయ్య, పిడమర్తి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## Format-C2

(For political party to publish in website, newspapers, TV)
Declaration about criminal antecedents of candidates set up by the party
**(As per the Judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors.Vs.Union of India & Anr.)**

Name of the political party : **BHARAT RASHTRA SAMITHI**
*Name of Election : **GENERAL ELECTIONS TO TELANGANA LEGISLATIVE ASSEMBLY-2023**
Name of State/~~UT~~ : **TELANGANA**

| 1 | 2 | 3 | 4 | | 5 | |
|---|---|---|---|---|---|---|
| Sl. No. | Name of Constituency | Name of candidate | (A)Pending Criminal Cases | | (B)Details about cases of conviction for criminal offences | |
| | | | Name of Court, Case No. & status of the cases (s) | Sections of the Acts concerned & brief description of offence (s) | Name of Court & date (s)of orders(s) | Description of offence (s) & Punishment imposed |
| 1 | 12 BODHAN | MOHAMMED SHAKIL AAMIR | 1)FIR No.168/2007, PS IGI Airport, New Delhi CC No:98807 of 2007 pending on the file of Hon'ble Addl. Chief Metropolitan Magistrate-01.Patiala House Court, New Delhi 2.FIR No:20/2013, PS Special Cell, NewDelhi Session Case No.115 of 2013 Hon'ble Additional District & Sessions Judge, Patiala House Court, New Delhi | U/s. 419, 420, 468, 471, 120-B of IPC 1860 and section12 of passport act Allegations of cheating, forgery criminal conspiracy, offence under passport Act. U/s.419,420,468,471,201,120-B, 34 of the Indian Penal Code, red with sections 3 and 4 of the MCOC Act. Allegations of cheating, forgery, Disappearance of Evidence or giving false information to screen the offender, criminal conspiracy & common intention. Dicharged vide order Dt: 24-07-2015 in SC No. 115 of 2013 appeal for revision is pending before Hon'ble High Court New Delhi with Crl Appeal No: 1100/2015 | -Nil- | -Nil- |
| 2 | 13-JUKKAL | HANMANT SHINDE | FIR No:67/2010 PS Dharmabad OMCA.No.27/2013 JFCM At Dharmabad RCC No.45/2023 | U/s.353,324,332,336,337,323 504,506,109,34 IPC Allegations of assult to deter a public servant, causing hurt, endangering life hurt to any person rashly voluntary, hurt intentional insult and criminal intimidation. | CC No: 23/2018 Special Session Judge for Travel of Criminal cases related to elected MPs, MLAs of State of TS Hyderabad orders issued for conviction dated: 07-04-2021 | Convicted U/s 255(2) of Cr.P.C. for offence U/s.145 (b) and 147 of the Railway Act imposed to pay Rs. 600/- as fine. |
| 3 | 15-YELLAREDDY | SURENDAR JAJALA | FIR No:21/2017 P.S.Devunipally, Kamareddy-503111 CC No:166/217 AJFCM KMR | U/s.341,143 R/w 34 IPC Unlawful Assemble at District Collectorate, Kamareddy | -Nil- | -Nil- |
| 4 | 16-KAMAREDDY 42-GAJWEL | KALVA KUNTLA CHANDRA SHEKAR RAO | 1)FIR No:105/2012 Police Station: Govt. Railway Police, Vikarabad (No Charge sheet filed/Not Charged). | U/s 151 of IR Act and 3 of PDPP Act On 16-10-2011, about 04.20 hrs on the instigation and abatement of JAC headed by 1.Prof Kodanda Ram Reddy 2.K.Chandra shekar Rao 3.K.Taraka Rama Rao and other accused have set fire on the track between Chittigadda and Gollaguda downline at KM.No:127/6-7 by A1 to A9. K.Chandrashekar Rao was shown as A-11. | -Nil- | -Nil- |
| | | | 2)FIR No:955/2011 Police Station: Banjara Hills, Hyderabad (No Charge Sheet filed/Not Charged) | U/s.188, 506 of IPC On 15.10.2011 at 11.00 hrs received a report of Sri B.Ramesh SI of Police, PS Banjara Hills stating that While he along with staff were on bandobust duties at the residence of Smt.Sabitha Indra Reddy, Hon'ble Minister for Home at Kamalapuri Colony, Banjara Hills some mob consisting of about 20 members gathered and tried to enter into the lane of house of the Hon'ble Minister forcibly in a violent manner in support of call given Rail Roko as part of Sakalajanula Samme given by Kodandaram, Chairman of Political JAC and KCR, TRS President and they staged dharna raising slogans against the government in support of separate Telangana State. K.Chandra shekar Rao was shown as A-2 | | |
| | | | 3)FIR No:432/2011 Police Station: Govt.Railway Police,Secunderabad (No Charge Sheet filed/Not Charged) | U/s147,117,151,188,341,353,506 r/w 149 of IPC, Sec3(2) (e) of PDPP Act, Sec 7(1) of Crl.Amdt Act and Sec.145, 147,174 (a) of IR Act. On rail Roko call given by Political JAC headed by K.Chandra shekar Rao, TRS Party President, on 15.10.2011 at 06.00 hrs Smt.Kavitha, Telangana Jagruthi President along with others came on Railway track and stopped the train engine which was coming from Sec'bad side. Further they sat on Rail way track and gave slogans as JAI TELANGANA, TELANGANA DROHULLARA KHABADDHAR and caused inconvienece to the trains and also obstruct the duties of Railway Employees. The police force stopped and took them K.Chandra shekar Rao shown as A-15 | | |
| | | | 4.FIR No.92/2011 Police Station: Govt.Railway Police, Vikarabad (No Chargesheet filed/ Not Charged) | U/s 147,341, 447, 188,109 R/W sec.149 of IPC and Sec. 150 of IR Act. On 16.10.11 at 12:15 hrs the complaint Sri G.T.Arsu, Dy. SS Tandur Rly station lodged complaint stating that the Telangana political Joint action committee TRS, BJP and some other political parties and JACs have given call for Rail roko from 15.10.11 to 17.10.11 and their leaders 1.K.Chandra shekar Rao and some other political leaders instigated and provoked the leaders, General public, employees business man, students and other to come on the Rly track | | |